www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
బుధవారం 11, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 222 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# హస్తినలోనే రేవంత్

- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

వివరాలు 2లో..







కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది.

# సమర్థ పాలన

- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



వార్త 2లో

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం



- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

వార్త 2లో

## ఆషాఢ బోనాలకు రూ.20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష

4లో





## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా

వార్త 2లో

## హైకోర్టులో హరీష్‌రావుకు ఊరట

### ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. హెచ్చరించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.



## విచారణకు కేసీఆర్

- మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్

వార్త 8లో

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

**బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం**

**రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్**

**బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా**





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ. 2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది. 13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది.

# సమర్థ పాలన

**అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోదీ**

**11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**





**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటు లోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒఃఊా ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

# హస్తినలోనే రేవంత్

**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**

**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**

**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు**

**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.



# ప్లాస్టిక్ వ్యర్థాలు.. పర్యావరానికి హానికరం..

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## పురపాలక పరిపాలన కమిషనర్ డైరెక్టర్ టి.కే. శ్రీదేవి

## ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించలేకపోతున్నామన్నారు

## మంజూరైన పనులను ఎలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు







**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, తడి, పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సిడిఎంఏ టి.కే. శ్రీదేవి కడ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించలేకపోతున్నామన్నారు. మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్ హౌస్ లను ఏర్పాటుచేసి ప్లాస్టిక్ సంబంధించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని కాపాడడానికి ప్రజల భాగస్వాముతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని ఆమె తెలిపారు. మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. దోమల బెడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాల నిర్వహించాలని ఆమె సూచించారు. కొడంగల్ ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంజూరైన పనులను ఇలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ముందుగా మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి లో ఏర్పాటు చేస్తున్న పార్కులో అధికారులతో కలిసి పురపాలక పరిపాలన కమిషన్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి మొక్కలు నాటారు. తదనంతరం పట్టణ కేంద్రంలోని జి.ఎన్. లహోటి కాలనీలోని పార్క్, పట్టణ ప్రకృతి వనంను అదేవిధంగా అమృత్ 2.0 నీటి సరఫరా పథకం కింద నిర్మాణం చేస్తున్న ట్యాంకు పనులను పరిశీలించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంఏయుడి జాయింట్ డైరెక్టర్ పల్గున్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని కుడకుడ బస్తీ దావఖానను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఓపి రిజిస్టర్, ఫార్మసి స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానేతెలియజేయ ాలనిసూచించారు. అక్కడే ఉన్న ప్రజలతోమాట్లాడివారిసమస్యలనుఅడిగితెలు సుకొని సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై సమాచారం ఇవ్వండి

## సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, దేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# నీళ్ళ విరోచనాలు,వాంతుల నుండి రక్షణ పొందేందుకు రోటా వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం



**వరంగల్, అక్షిత బ్యూరో**

వరంగల్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన తీవ్ర నీళ్ల విరోచనాలు వాంతులు నుండి కాపాడే రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి డాక్టర్లకు , సూపర్వైజర్ ఆఫీసర్స్ , ఫార్మసీ ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్స్ కు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య అధికారి మాట్లాడుతూనోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయి,బిడ్డ పుట్టిన 6 ,10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారనితీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు ,జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన తగ్గడం, బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటా వైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుందన్నారు. వ్యాధి నిరోధిక టీకా నిల్వల కోసం మరియు పంపిణీ కోసం రూపొందించిన ఈవిన్ నెట్వర్క్ పోర్టల్ గురించి పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లాలో అర్హత కలిగిన వారందరికీ వ్యాక్సిన్ ఇచ్చి వ్యాధులు రాకుండా చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్ ,డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుంది

## -ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

## -నూతన వసతి గృహ సంక్షేమ అధికారులకు యూనియన్ సభ్యత్వం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇటీవల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొనిదెన(బుల్లెట్) శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా వచ్చిన మీ అందరికీ టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన స్వాగతం తెలుపుతున్నాము. టీఎన్జీవోస్ యూనియన్ ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారంలో ముందుంటుంది. నూతనంగా ఉద్యోగంలోకి వచ్చిన మీరు యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని టీఎన్జీవోస్ యూనియన్ మీ అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని వసతి గృహ సంక్షేమ అధికారులుగా పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పటంలో మీరందరూ ముందుండాలని మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని చెప్పారు. కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మీకేమైనా సమస్యలు వస్తే మీ ఫోరం అధ్యక్ష కార్యదర్శుల ద్వారా మా దృష్టికి తీసుకురండి మా పరిధిలో ఉండే సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం టీఎన్జీవోస్



అధ్యక్ష కార్యదర్శులను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు కోశాధికారి కే తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్ విజయ జి కరుణాకర్ బాలాజీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# పాకాల ఎకో టూరిజంగా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి





## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయోడైవర్సిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్యకలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -విద్యార్థుల సంఖ్యను పెంచాలి

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ రవి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని లోని వార్డు నెంబర్ రెండు లో గల రాజీవ్ గృహ కల్ప కాలనిలోని అంగవాడి కేంద్రంలో స్కూల్ రి ఓపెనింగ్ సెల్ఫి డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పుష్పాలత సభ్యులు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్పందన పేరెంట్స్ గ్రామ పెద్దలు దేవరకొండ రవి చికటి శ్రీను నగేశ్ అంగన్ వాడి టిచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# దక్షిణాదిన భాషా వివాదం బిజెపి పాచిక

## సంపాదకీయం...

**కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్లో దశాబ్దాల తర్వాత వచ్చిన సినిమా 'థగ్ లైఫ్' సరిగ్గా ఆడకపోయినా ఆ నేపథ్యంలో అనుకోకుండా వచ్చిన ఒక వివాదాన్ని మాత్రం బిజెపి బాగా పెద్దది చేస్తున్నది. కర్ణాటక తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో తనకంటూ పెద్ద పునాది లేని బిజెపి ఆ ఒక్కచోట మళ్లీ పుంజుకోవడానికి ఈ వివాదాన్ని సాధనంగా చూస్తున్నదా అని సందేహం కలుగుతుంది. అదే సమయంలో తమిళ, కన్నడ భాషల అనుబంధం గురించి కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల నిజానిజాలు కూడా ప్రజలు ఆలోచి స్తున్నారు. ఆ అంశంలో మరింత స్పష్టత కోసం ప్రయత్నించవచ్చు. విమర్శించుకోవచ్చు. అంతేకానీ ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, వివాదాలు పెంచాలని చూడటం మటుకు వాంఛనీయం కాదు. నటుడు ప్రకాష్‌రాజ్ లాగే కమల్‌హాసన్ కూడా- ప్రధానంగా తమిళనాడులో బిజెపి కూటమికి, దాని మత రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న వ్యక్తి. మొదటి లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమిని బలపరిచి తన మక్కల్ నీది మయ్యం పార్టీని పోటీకి దూరంగా ఉంచారు.**



ప్రస్తుతం ఆయన తమిళనాడు ఇండియా వేదిక రాజ్యసభకు పంపిస్తున్నది. ఆయన మాటలపై మంట పెట్టడంలో బిజెపికి ఆ కడుపు మంట కూడా ఉంటుందనేది స్పష్టం. ప్రకాష్‌రాజ్ విషయంలోనైతే ఎప్పటికప్పుడు దాడి చూస్తూనే ఉంటాం. ఇంటింటికి సింధూరం తీసుకువెళ్తామని ఈ మధ్య మోడీ చేసిన వ్యాఖ్యపై ఆయన స్పందిస్తూ 'ఈ వృద్ధుడు కుంకుమ తీసుకుపోతే ఎవరు తీసుకుంటారని' ప్రశ్నించారు. భాషా పరంగా గాని, సంప్రదాయ కోణంలో కానీ ఈ మాటల్లో పెద్ద తప్పేమీ లేదు. అయినా అదేదో భారతీయ మహిళలను కించపరిచినట్టుగా రభస చేయడానికి విఫల యత్నం చేసింది.

### ప్రేమ పూర్వకంగానే

తన సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా షో నిర్వహించిన కమల్‌హాసన్ వాస్తవానికి బహు భాషా నటుడు. దక్షిణాదిన అన్ని భాషల్లోనూ ఆయన చిత్రాలు విజయవంతం కావడమే కాదు, 50 ఏళ్ల కిందటే హిందీలోనూ సత్తా చూపిన ప్రతిభావంతుడు. ఆ మాటకొస్తే ఆయన సమకాలికుడైన రజనీకాంత్ అసలు కన్నడ సీమ నుంచే వచ్చినవారు. కన్నడం, తమిళం ఒకటేనంటూ అనుబంధం చాటడానికి కమల్‌హాసన్ ఉత్సాహంలో తమిళం నుంచి కన్నడం పుట్టిందని భాషావేత్తలు చెప్పారని అన్నారు. ఆయన ఈ మాటలు అన్నప్పుడు పక్కన ప్రఖ్యాత కన్నడ హీరో రాజ్‌కుమార్ పుత్రుడైన శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని గుర్తుంచుకోవాలి. కావేరి జలాలతో సహా రెండు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలు ఉన్న మాట నిజమైనా అనుబంధం కూడా చాలా ఎక్కువ. తాను ఆ స్నేహభావాన్ని చాటడానికే మాట్లాడానని కమల్ పదే పదే వివరించారు. అయినా ఆయన కన్నడాన్ని అవమానించారని, క్షమాపణలు చెప్తే తప్ప సినిమా విడుదల కానీయబోమని ఈ వర్గాలు రభస సృష్టించాయి. ప్రధాన ప్రతిపక్షమైన బిజెపి ఈ వైఖరి తీసుకున్నప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కొంతవరకూ అదే తరహాలో మాట్లాడారు. వీటన్నిటి తర్వాత%ా% కమల్‌హాసన్ ఆ మాటలు వెనక్కు తీసుకుంటేనే ఆయన సినిమా కన్నడ వెర్షన్ విడుదలకు ఒప్పుకుంటామని కర్ణాటక ఫిలిం ఛాంబర్ షరతు పెట్టింది. తాను ప్రేమతో ఆ మాట అన్నాను తప్ప మరో విధంగా కాదని, ప్రేమ క్షమాపణలు చెప్పదని కమల్ స్పష్టీకరించారు. ఆశ్చర్యం ఏమంటే కర్ణాటక హైకోర్టు కూడా దీనిపై అవసరాన్ని మించి స్పందించడమే కాక క్షమాపణలు చెప్పి తీరాలని సూచించింది. మీరు ఏమైనా చరిత్రకారులా భాషానిపుణులా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్కృతి, మతం పేరుతో కీలక పదవుల్లో ఉన్న నాయకులు రకరకాలుగా మాట్లాడినప్పుడు మిన్నకుండిపోయిన ఉన్నత న్యాయస్థానాలు సమస్య లేని చోట వివాదం పెంచే వ్యాఖ్యలు చేయడం ఇక్కడ గమనించవచ్చు. అయితే ఆయన తన చిత్రాన్ని కన్నడలో విడుదల చేయరాదని క్షమాపణల ప్రసక్తి లేదని ప్రకటించారు. అదే సమయంలో తన స్నేహపూర్వక వ్యాఖ్యలను వివరిస్తూ చాంబర్‌కు లేఖ కూడా రాశారు. ఈ లోగా ఇతర రాష్ట్రాలలో ఆ చిత్రం విడుదల, విఫలం కూడా సంభవించాయి.

### చరిత్ర వాస్తవాలేమిటి?

ఇంతకూ మనం ఆ వ్యాఖ్యలను ఎలా చూడాలి? దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, తుళు ఒకే కుదురు నుంచి వచ్చాయని భాషావేత్తలు మొదటి నుంచీ భావిస్తున్నారు. అదే ఆది ద్రావిడ భాష. ఈ క్రమంలో ముందు తమిళ భాష విడిపోయిందని ఒక బలమైన అభిప్రాయం ఉంది. తమిళ భాషా సాహిత్య ఆధారాలు మిగిలిన వాటికంటే ప్రాచీన కాలం నుంచి లభ్యం కావడం ఇందుకు ప్రధాన కారణం. క్రీస్తుపూర్వం సంగం సాహిత్యం అనేది తమిళంలో తొలి వారసత్వంగా పరిగణిస్తారు. ఇందులో బౌద్ధ, జైన కథలు కూడా అనేకం ఉంటాయి. కన్నడంలో 8వ శతాబ్ది నుంచి సాహిత్యం లభిస్తున్నది. తెలుగుకు వస్తే 11వ శతాబ్ది నాటి నన్నయ్య భారతాన్ని ఆదికావ్యమంటూ ఇటీవల వరకు గొప్పగా చెప్పేవారు. 1000 ఏళ్ల తెలుగు సాహిత్యం అన్న మాట అలా పుట్టిందే. ఈ మూడు భాషలు ఒకదాని నుంచి ఒకటి వచ్చాయని చెప్పడానికి ఆధారాలు లేకపోయినా అన్ని ఒకే కుదురు అన్నది మాత్రం దాదాపు కచ్చితంగా ఒప్పుకున్నదే. భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన భాషావేత్త డాక్టర్ భద్రిరాజు కష్ణమూర్తి దగ్గర నుంచి పాశ్చాత్య పరిశోధకుల వరకు ఈ అంశాన్ని ధ్రువీకరించారు. బహుశా కమల్ ఉద్దేశం కూడా ఇదే అయి ఉండవచ్చు. అపార్థం ఉంటే సవరించుకోవచ్చు కానీ క్షమాపణలు, భాషా యుద్ధాలు అవసరమేముంది? తమిళనాడు సిపిఎం కార్యదర్శి షణ్ముగం ఒక సభలో మాట్లాడుతూ ఇదే చెప్పారు. తమిళనాడులో కాలూనితే చాలని, కర్ణాటకలో ఎలాగో మళ్లీ అధికారంలోకి రావాలని తంటాలు పడుతున్న బిజెపి దీన్ని కావాలనే పెద్దది చేస్తున్నది. వారికి తమిళనాడులో అవకాశం తక్కువ. పైగా అక్కడ కమల్ ప్రత్యర్థి శిబిరంలో వున్నారు. మొన్న లోక్‌సభ ఎన్నికల్లో 100 శాతం ఇండియా స్ట్రయిక్ రేట్‌కు కలసి వచ్చారు. ముందే చెప్పినట్టు లౌకికవాదంతో నిలబడుతున్న ఈ ప్రముఖ నటుల పట్ల ద్వేషం కూడా ఇందుకు కారణం అని చెప్పాలి. ఈ వివాదంలో కమల్ యథాలాపంగా స్నేహపూర్వకంగా మాట్లాడిన దానికి, బిజెపి వర్గాలు రాజకీయ వ్యూహాలతో చేస్తున్న దానికి మధ్య తేడా కాదనలేనిది. ముందు వెనకలు అలా ఉంచితే దక్షిణాది భాషల మధ్య అనుబంధం చెరిపివేయలేనిది. దేశం మొత్తం మీద హిందీ భాషను బలవంతంగా రుద్దాలని, అసలు భాషా ప్రయుక్త రాష్ట్రాల హక్కులను హిందీ హిందూత్వతో అణగదొక్కాలని చూస్తున్న సంఘపరివార్ ఇలాంటి హడావుడి చేయటం మరింత హాస్యాస్పదం.

## కలానికి సంకెళ్ల...!

**జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి...!!**

**పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదు... అరెస్టును నిరసిస్తూ... నల్ల బ్యాడ్జిలతో జర్నలిస్టుల నిరసన...!!!**



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనం సాక్షి పత్రికా ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసు నమోదు చేయయడం... పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమేనని... జనగామ జిల్లా బచ్చన్నపేట మండల జర్నలిస్ట్ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం రెహమాన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ... మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ... రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే ఒక పత్రిక ఎడిటర్ గా ప్రజా సమస్యలను పత్రికలో కవరేజీ చేస్తే...?సీనియర్ జర్నలిస్టు రెహమాన్ ను ఏ2 గా చేర్చి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఘటనకు ఎలాంటి సంబంధం లేని రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు మల్యాల బాల్ నరసయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి బిక్షపతి, వనమైన వెంకటేష్ గౌడ్, తేలు కంటి శ్రీనివాస్, పంబాల మల్లేష్ , సందెల బాల సిద్ధులు, చింతల మధు కృష్ణ, అల్వాల రాజు ఉన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మృతి.

**డిండి, అక్షిత ప్రతినిధి :**

డిండి మండలంలోని నగర దుబ్బ తండా గ్రామంలోని కారంటోతూ సిద్దు తండ్రి చంద్రు వయసు 13 సంవత్సరాలు అనే విద్యార్థి సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో, గ్రామ సరిహద్దులోని మిట్టన్ కుంట కు తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి, ప్రమాదవశాత్తు మరణించినట్టు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.మంగళవారం మృతుని తండ్రి చంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# ఆషాఢ బోనాలకు రూ.20 కోట్లు విడుదల

**శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి**

**హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ**

**అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ల్ఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## అశ్విన్?కు భారీ ఫైన్

**అక్షిత ప్రతినిధి :**

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్?కు షాక్ తగిలింది. అంపైర్?పై కోపం ప్రదర్శించినందుకు అతడికి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. ఏంటీ ఐపీఎల్ టోర్నీ ముగిసింది కదా, మరి ఫైన్ ఎలా పడింది అనుకుంటున్నారా? మరి ఇది ఏ మ్యాచ్?లో జరిగిందంటే??అశ్విన్ ప్రస్తుతం 2025 తమిళనాడు ప్రీమియర్ లీగ్ టోర్నీలో ఆఘుతున్నాడు. ఇందులో అశ్విన్ దుండిగల్ డ్రాగన్స్? జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నారు. టోర్నీలో భాగంగా సోమవారం దుండిగల్ డ్రాగన్స్ – ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిజాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్?లో సాయి కిషోర్ బంతిని స్వీప్ ఆడబోయిన అశ్విన్?ను అంపైర్ ఎల్?బీడబ్ల్యూగా ఔటిచ్చాడు. 5వ ఓవర్లో ఐదో బంతిని అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా, బాల్ ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా, బౌలర్ అప్పీల్ చేశాడు. ఫీల్డ్ అంపైర్ కృతిక వెంటనే ఔటిచ్చింది. లెగ్ స్టంప్ ఆవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే రెండు రివ్యూలు వాడేయడంతో, సమీక్ష తీసుకోడానికి ఛాన్స్ లేకుండా పోయింది. దీంతో తనను ఔటివ్వడంతో అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ సహనం కోల్పోయిన అశ్విన్, బ్యాట్?ను బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు.



అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ తాజాగా చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. ఇందులో 10 శాతం అంపైర్?పై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు, 20 శాతం పరికరాలు ధ్వంసం చేసినందుకు ఫైన్ పడింది.

# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

## 18 మంది సభ్యులతో భారత జట్టు

**అక్షిత ప్రతినిధి :**

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు. అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది.

టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..

అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.



# ఆర్ఆర్ఎల్ఆర్, ఎంసీఎల్ఆర్‌లకు బ్యాంకర్ల కోత..

## దిగొస్తున్న లోన్ టెన్యూర్, ఈఎంఐల భారం 10 నుంచి 50 బేసిస్ పాయింట్లదాకా తగ్గింపులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవలి ద్రవ్యసమీక్షలో రెపోరేటును అర శాతం కోత పెట్టిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. గత వారం జరిగిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోను ఆర్బీఐ 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లు రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆధారిత రుణాలపై, మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్) ఆధారిత లోన్లపై వసూలు చేస్తున్న వడ్డీరేట్లకు 10 నుంచి 50 బేసిస్ పాయింట్లదాకా కత్తెర వేశాయి.

### బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) తమ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. తగ్గిన వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే వర్తిస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలిపింది. ఆర్ఆర్ఎల్ఆర్ అనుసంధానంగా ఈ బ్యాంక్‌లో లోన్లు తీసుకున్న రుణగ్రహీతలందరికీ ప్రయోజనం చేకూరుతుంది. కాగా, ప్రస్తుతం బీవోబీ ఆర్ఆర్ఎల్ఆర్ 8.15 శాతంతో మొదలవుతున్నది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ అన్ని కాలపరిమితులపై 10 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఈ నెల 7 నుంచే తగ్గిన వడ్డీరేటు అమల్లోకి వచ్చింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారంగా రుణాలు తీసుకున్న రుణగ్రహీతలకు ఈ నిర్ణయం లాభిస్తుంది. కాగా, ప్రస్తుతం ఓవర్‌నైట్, నెల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉన్నాయి. 3 నెలలది 8.95 శాతానికి, 6 నెలలు, ఏడాది టెన్యూర్ 9.05 శాతంగా ఉన్నాయి. రెండేండ్లు, మూడేండ్లు టెన్యూర్స్‌పై వడ్డీరేటు 9.10 శాతంగా ఉన్నది. ఇదిలావుంటే ఆర్ఆర్ఎల్ఆర్‌నూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయి. దీని ఆధారంగా రుణాలు తీసుకున్నవారికి వచ్చే నెల నుంచి ఈ లాభం అందనున్నట్టు తెలుస్తున్నది.

### పంజాబ్ నేషనల్ బ్యాంక్

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆర్ఆర్ఎల్ఆర్ 50 బేసిస్ పాయింట్లదాకా తగ్గింది. సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీంతో గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతం నుంచి మొదలవుతుండగా, వాహన రుణాలపై 7.80 శాతం నుంచి ప్రారంభమవుతున్నది.

### యూకో బ్యాంక్

అన్ని రకాల టెన్యూర్స్‌పై యూకో బ్యాంక్ ఎంసీఎల్ఆర్ తగ్గింది. తగ్గిన వడ్డీరేట్లు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. నెల ఎంసీఎల్ఆర్ 8.35 శాతానికి, ఓవర్‌నైట్ 8.15 శాతానికి, 3 నెలలు 8.50 శాతానికి, 6 నెలలు 8.8 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతానికి దిగొస్తున్నాయి. అయితే సోమవారం నుంచే ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తుతం ఇది 8.30 శాతంగా ఉన్నది.

### బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ వడ్డీరేటు 8.35 శాతంతో మొదలవుతున్నది. తగ్గించిన వడ్డీరేటు ఈ నెల 6 నుంచే అమల్లోకి వచ్చిందని ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ తెలిపింది.

### కరూర్ వైశ్యా బ్యాంక్

6 నెలల ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు, ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 20 బేసిస్ పాయింట్లు కోతపెట్టి 9.80 శాతానికి తీసుకొచ్చింది ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ కరూర్ వైశ్యా బ్యాంక్. కొత్త వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే అమల్లోకి వచ్చాయి.

### ఆర్ఆర్ఎల్ఆర్ అంటే?

రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆర్బీఐ రెపోరేటు ఆధారంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ రెపోరేటును తగ్గిస్తే ఇది తగ్గుతుంది. పెంచితే పెరుగుతుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్ల (ఈబీఎల్ఆర్)లో ఆర్ఆర్ఎల్ఆర్ కూడా ఒకటి.

### ఎంసీఎల్ఆర్ అంటే?

మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకులే నిర్ణయిస్తాయి. దీన్ని ఇంటర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఐబీఎల్ఆర్)గా కూడా పరిగణిస్తారు. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి, అందుబాటులో ఉన్న నిధులు, వాటికయ్యే ఖర్చులపై ఈ వడ్డీరేటు ఆధారపడి ఉంటుంది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ఐపీవోకి లలితా జ్యువెల్లరీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జ్యువెల్లరీ..స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ఈ వాటాల విక్రయం ద్వారా గరిష్ఠంగా రూ.1,700 కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా షేర్లను జారీ చేయడం ద్వారా రూ.1,200 కోట్లు, కంపెనీ సీఎండీ కిరణ్ కుమార్ జైన్‌కు చెందిన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా మరో రూ.500 కోట్లను సేకరించాలని నిర్ణయించింది. ఈ విషయం సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్‌పెక్టస్(డీఆర్‌హెచ్‌పీ)లో వెల్లడించింది. అర్హత కలిగిన ఉద్యోగులకు రాయితీతో కూడిన షేర్లను కేటాయించనున్నది సంస్థ. ఈ వాటాల విక్రయంతో వచ్చిన నిధుల్లో రూ.1,014.50 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి, కార్పొరేట్ అవసరాల నిమిత్తం వినియోగించనున్నట్టు ప్రకటించింది. 1985లో చెన్నైలో తన తొలి స్టోర్‌ను ప్రారంభించిన సంస్థ..ప్రస్తుతం తన స్టోర్ల సంఖ్యను 56కి పెంచుకున్నది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లో 22, తమిళనాడులో 20, కేరళలో ఏడు, తెలంగాణలో ఆరు, పుదుచ్చేరిలో ఒక్క స్టోర్‌ను నిర్వహిస్తున్నది. డిసెంబర్, 2024తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికిగా సంస్థ రూ.12,594.67 కోట్ల ఆదాయంపై రూ.262.33 కోట్ల నికర లాభాన్ని గడించింది.



# తనపై అవినీతి ఆరోపణలను ఖండించిన దళిత ఎమ్మెల్యే




**తిరుమలగిరి /తుంగతుర్తి, అక్షిత ప్రతినిధి:-**

తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో మాట్లాడిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు వారు మాట్లాడుతూ నాపై వచ్చిన అవినీతి ఆరోపణలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను దళిత ఎమ్మెల్యే అయిన నేను నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న నన్ను నాపై పెరుగుతున్న అభిమానాన్ని ప్రజాదరణ ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తూ నన్ను బ్లాక్మెయిల్ చేయాలని చూశారు. వీడియో మార్ఫింగ్ చేశారు. నన్ను ప్లాన్ ప్రకారం ఇరికియాలని అనుకున్నారు. గత 40 ఏళ్లుగా నా జీవితమే తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి కోసం మరియు తుంగతుర్తి ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం అని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, గుడిపాటి సైదులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

11వ అంతర్జాతీయ యోగా ఉత్సవాల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యోగ ప్రాణ యామం తోపాటు ధ్యానం చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చునని, తద్వారా నిత్యం ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన మినీ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా అధికారిని డాక్టర్ మమత, డిపిఎం కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఏకైక జిల్లా ఖమ్మం

### -ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఏకైక జిల్లా ఖమ్మం మాత్రమేనని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. నిన్న పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు. 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసన సభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మ రెడ్ల పార్టీలు కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభిస్తానని 2028 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు. ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్రు నాయక్ పెళ్లూరి విజయ్ కుమార్ పి దేవి టీవీ రాజు పల్లెపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**



దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముదిగొండ రోడ్డు వద్ద పెద్దగట్టు 10మంది లబ్ధిదారులకు 13లక్షల రూపాయలు,అంబా భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 32 లక్షల రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను 30మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. అనంతరం నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారి పునరావాసం కొరకు చింతపల్లి గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూములకు ఆయా రైతులకు ప్రభుత్వం నుంచి 84లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను 09 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పెద్దగట్టు, అంబా భవాని, నక్కలగండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్సీ బద్రు నాయక్, ఈ ఈ నెహ్రూ నాయక్ రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ ఎస్ డి సి యూనిట్ -1 నీల, డీఎఫ్ఓ రాజశేఖర్ ఆర్డీఓ రమణా రెడ్డి ఎఫ్ డి ఓ సంగీత డి ఈ లు, ఏ ఈ లు,ఫారెస్ట్ అధికారులు , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలపై వివక్ష

### -20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన వారికి ఎలాంటి పదవులు లేవు

### -నిన్న కాక మొన్న పలు పార్టీలు మారి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికి కీలక పదవులు





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో ముస్లింలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు బ్యాంకు గా ఉంటున్నారు. చోటేబాబా మహమ్మద్ జావిద్ వంటి సీనియర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు గత 20- 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కి ఈ మధ్య వచ్చిన అగ్ర నాయకులు ముస్లిం మైనార్టీలకు పదవులు దక్కకుండా చేస్తున్నారు. ఎమ్మెల్యే రేస్ లో ఉన్న మహమ్మద్ జావేద్ కి తీవ్ర అన్యాయం చేశారు. రాష్ట్రా జిల్లా స్థాయిలో ఎలాంటి పదవులు సైతం ఇవ్వకుండా పక్కన పెట్టేశారు. నిన్న ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి పదవులలో సైతం పలు పార్టీలు మారి మొన్న కాంగ్రెస్ పార్టీలో చేరినవారికీ కీలక పార్టీ పదవులు అప్పగించారు. మైనార్టీ నేతలపై వివక్ష కొనసాగించారు. దీంతో ఖమ్మం జిల్లాలో ముస్లిం మైనార్టీలు భగ్గుమంటున్నారు. అటు రాష్ట్రంలోనూ ముస్లిం మైనార్టీలకి మంత్రి పదవులు రాకుండా అడ్డుకోవడం ఇటు ఖమ్మం జిల్లాలో సైతం సీనియర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులను పక్కన పెట్టేస్తున్నారు. దీంతో ముస్లిం సామాజిక వర్గంలో ఆగ్రహ జ్వాలలు రగులుతున్నాయి. ముస్లిం మైనార్టీలకు గ్రూప్స్ డిఎస్సీ బ్యాంక్ జాబ్స్ శిక్షణ ఇచ్చే మైనార్టీ స్టడీ సర్కిల్ కు భూమి కేటాయించాలని మైనార్టీ నాయకులు పలు సార్లు మంత్రులకు విన్నవించిన ఇప్పటివరకు కాంగ్రెస్ పాలకులు స్పందించలేదు.

# డిసిసి కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు...!

### డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్... జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రియతమ ఆత్మీయుడు అన్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి... శాలువాతో సన్మానించి... డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డితో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, జనగామ 5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు, యశ్వంతపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, సోషల్ మీడియా నాయకులు రాజశేఖర్, అరవింద్ గౌడ్,యండి జరుర్, పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి డా॥,గంగిడి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాంపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి రోగులకి పండ్లు బ్రెడ్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, మంటిపల్లి శ్రీశైలం,ప్రధానకార్యదర్శి పొలగోని శ్రీకాంత్, పానగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్,ఉగ్గపల్లి యాదయ్య,పొలగోని నాగరాజు, ధరమ్ సింగ్, డాక్టర్ భవాని సాగర్, ఆశ వర్కర్స్, స్టాప్ నర్సులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక


**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక కూపన్ లను మున్నేరు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్ పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. స్త్రీ టీ స్టాల్ షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు



మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె అనంతరాజు ఎంపిడిఓ శ్రీనివాస్ రావు ఏపిఎం శ్రీనివాస్ రావు సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి లక్ష్మి ఇందిరా భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# పిలక గిలక కాంట్రవర్సీపై ఎట్టకేలకి స్పందించిన మంచు విష్ణు

పిలక గిలక" వివాదం, టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హీరో మంచు విష్ణు నటిస్తూ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కన్నప్పలో పిలక గిలక అంటూ బ్రాహ్మణులని అవమానపరిచారని, తక్షణమే మోహన్ బాబు కుటుంబం యావత్ మానవ జాతికి క్షమాపణ చెప్పి "కన్నప్ప" సినిమాలో ఉన్న పిలక-గిలక సన్నివేశాలను తొలగించాలని బ్రాహ్మణ సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. అవి తొలగించని పక్షంలో మూవీ విడుదల కాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సంఘటన, టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది .మూవీలో బ్రహ్మానందం, సప్తగిరి పోషించిన పాత్రల పేర్లు తమ మనోభావాలు దెబ్బతీశాయని బ్రాహ్మణ సంఘాలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో మంచు విష్ణు స్పందించారు.. తాము ఎవరి మనోభావాలు దెబ్బతీయకుండా మూవీ రూపొందించామని చెప్పారు. ఆ పరమశివున్ని భక్తితో చూపించామని అన్నారు. ఈ మూవీలో సీన్స్ షూటింగ్ చేసే ముందు ప్రతీ రోజూ భక్తితో దేవున్ని పూజించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకునేవాళ్లమని విష్ణు పేర్కొన్నారు. స్క్రిప్ట్ దశలోనే వేదాధ్యయనం చేసిన వారితో పాటు, పలువురు ఆధ్యాత్మిక వేత్తల నుంచి సలహాలు కూడా స్వీకరించినట్టు తెలియజేశారు. కన్నప్ప సినిమా ముఖ్య ఉద్దేశం భక్తితత్వాన్ని వ్యాప్తి చేయడమే తప్ప ఎలాంటి వివాదాలు కాదు. మూవీ రిలీజ్ అయ్యే వరకూ ప్రతి ఒక్కరూ దయచేసి ఓపికతో ఉండండి.







# కమల్, సారిక విడిపోవడమే మంచిది..

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ చాలా ఓపెన్‌గా ఉంటుంది. ఏ విషయంపైనైన కూడా చాలా క్లారిటీగా మాట్లాడుతుంది. ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ఈ ముద్దుగుమ్మ త్వరలో సలార్ 2 చిత్రంతో ప్రేక్షకులని పలకరించనుంది. ఈ అమ్మడు తాజాగా తన తల్లిదండ్రుల విడాకులపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తన తండ్రి కమల్ హాసన్ మరియు తల్లి సారిక విడిపోవడం గురించి శృతి మాట్లాడుతూ .. నా చిన్నప్పుడే వారు విడిపోయారు. అందుకు నేను బాధపడలేదు. కలిసి ఉండి బాధపడే బదులు, విడివిడిగా సంతోషంగా ఉండడమే మంచిదని నాకు అనిపించింది అని శృతి హాసన్ కామెంట్ చేసింది.



# వర్ణించ తరం కానిది నీ ప్రేమ..

అన్యోన్య దాంపత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు కోలీవుడ్ క్యూట్ కపుల్ నయనతార, విఘ్నేష్. ఈ జంట దంపతులై సోమవారానికి మూడేళ్లు. ఈ సందర్భంగా నయనతార షేర్ చేసిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలతోపాటు తన భర్తకు ఓ అద్భుతమైన ప్రేమలేఖను కూడా రాసేశారు నయనతార. 'ఒకరిపై ఒకరు ఇంతలా ఎలా ప్రేమ చూపుతారనేది ఎప్పటికీ సమాధానం దొరకని ప్రశ్నే అనుకున్నాను. కానీ.. నీ రూపంలో దానికి సమాధానం దొరికింది. వర్ణించడానికి అలవికానిది నీ ప్రేమ. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా మొదలైన మన ప్రయాణం నలుగురిగా మారింది. కోరుకోవడానికి ఇంతకు మించి ఏముంటుంది? స్వచ్ఛమైన ప్రేమను పంచుతున్న నా జీవిత భాగస్వామికి పెళ్లిరోజు శుభాకాంక్షలు.' అని పొయెటిగ్గా విష్ చేశారు నయనతారు. ఈ పోస్ట్ చూసిన వారంతా ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# తమ్ముడి హంగామా

నితిన్ కథానాయకుడిగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'తమ్ముడు'. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రధారులు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ నెల 11న సాయంత్రం 5గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా 'తమ్ముడు' మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ వీడియోను ఫన్నీగా మేకర్స్ డిజైన్ చేశారు. లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్‌ఆదిత్య అందరూ కలిసి ఈ సినిమా ట్రైలర్ రిలీజ్‌కీ తామంటే తామే కారణమని గొడవ పడుతుండగా.. దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ముందు ట్రైలర్ చూడండి..' అని చెప్తాడు. ఈ విధంగా మూవీ లవర్స్‌లో సినిమాపై ఆసక్తి పెరిగే విధంగా ట్రైలర్ అనౌన్స్‌మెంట్ వీడియోను మేకర్స్ డిజైన్ చేశారు. ఎంసీఏ, వకీల్‌సాబ్ చిత్రాల తర్వాత శ్రీరామ్ వేణు దర్శకత్వం వస్తున్న ఈ సినిమా దర్శకుడిగా అతని స్థాయిని మరింత పెంచేలా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.

# వేదం చదివిన శరభం యుద్ధానికి దిగింది

'నా శివుడి అనుమతిలేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు..నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ ప్రళయకాల రుద్రుడివలే 'అఖండ-2: తాండవం'కు సిద్ధమయ్యారు అగ్ర నటుడు బాలకృష్ణ. ఆయన తాజా చిత్రం 'అఖండ-2' దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో 14 రీల్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. నేడు బాలకృష్ణ జన్మదినం. ఈ సందర్భంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. కైలాస పర్వతం నేపథ్యంలో మొదలైన టీజర్ ఆద్యంతం రోమాంచితంగా సాగింది.అఖండగా బాలకృష్ణ పాత్ర రౌద్రరసపూరితంగా సాగింది. 'వేదం చదివిన శరభం యుద్ధానికి దిగింది..' అనే సంభాషణతో ముగిసిన టీజర్ అభిమానులకు కావాల్సినంత థ్రిల్‌ను పంచింది. దర్శకుడు బోయపాటి శ్రీను యూనిక్ మేకింగ్, బాలకృష్ణ హై ఇంటెన్సిటీ పర్ఫార్మెన్స్, కైలాసగిరి నేపథ్య విజువల్స్ టీజర్‌పై అంచనాలు పెంచాయి. ఈ చిత్రానికి సంగీతం: తమన్, సమర్పణ: దర్శకత్వం: బోయపాటి శ్రీను.



# రాజీవ్ స్టేడియంకు గోడ కట్టాలి

## క్రీడాకారుల నిరసన



**మిర్యాలగూడ, జూన్ 10 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పి మైదానంలో గత ప్రభుత్వంలో గోడను కూలగొట్టి మైదానంలో అప్పటి సిఎం కెసిఆర్ ఎన్నికల సభ నిర్వహించారు. తరువాత రెండు సంవత్సరాలైనా గాని ఈ గోడ నిర్మించక పోవడంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. క్రికెట్ ఆడే సమయంలో 4 గేట్ల నుండి వచ్చే పాదచారులు, వాహనదారులకు తగిలి ఇబ్బంది కలుగుతున్నదన్నారు. గ్రౌండ్లో మూత్ర శాలలు లేవు, కనీస వసతులు లేవనీ క్రీడాకారులు పాదచారులు వివిధ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు దృష్టి పెట్టి గోడ నిర్మించి క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, సీనియర్ క్రీడాకారులు అతిఫ్, ఎస్.శ్రీనివాస్, తౌఫిక్, ఆరిఫ్, నజీర్, ఇర్ఫాన్, ఉదయ్, జానీ, సర్దార్ సింగ్, సుందర్ సింగ్, భగత్ సింగ్, దుర్గాసింగ్ పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ఫలితాల లో 470 మార్కులు సాధించిన కోలపల్లి దీపిక రత్న....



**పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియజేసిన పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

పిన్న వయసులోనే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టడమంటే ఇదే మన రాష్ట్రంలో అత్యున్నత స్థాయి పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాల లో 470 మార్కులు సాధించి, మల్టి జోన్ 2 లో 123 వ ర్యాంక్ సాధించి గ్రూప్ 1 కు ఎంపికైన మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ కి చెందిన కోలపల్లి ప్రసాద్ కుమార్తె కోలపల్లి దీపికా రత్న ని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శాలువతో సత్కరించి ,పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియజేశారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**

**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**

**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి...**

ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు– ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, –ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, –ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ –టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు– కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్దంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ– సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందామన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు– చేసిన –ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు– చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు– చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు.

# విచారణకు కేసీఆర్

**మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు**

**చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు**

**భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్**

**గజ్వెల్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు– ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు– సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు– చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి..ఎంఈఓ బాలునాయక్





**మిర్యాలగూడ, జూన్ 10 అక్షిత ప్రతినిధి :**

మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ అన్నారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున ముందస్తుగా మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, పాఠశాలలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బల్మాట్లాడుతూ బడిబాట ఉపాధ్యాయులు నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన పోషక పదార్థాలతో రుచికరంగా తయారుచేసి పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులకు అందించాలన్నారు. బియ్యం పప్పు దినుసులు సురక్షిత ప్రదేశాలలో నిలువ ఉంచాలని నూనె, ఇతర వంట దినుసులు తాజాగా నాణ్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆవరణలోమొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, కరుణాకరరెడ్డి, ధర్మానాయక్, సిద్ధికి , ఆర్పి వేణుధర్, సిఆర్పిలు పాల్గొన్నారు.

# బిజెపి మండల కమిటీ ఎన్నిక

**అడ్డగూడూరు బిజెపి మండల అధ్యక్షుడు గా ననుబోతు సైదులు**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

బిజెపి అడ్డగూడూరు మండల అధ్యక్షుడిగా ననుబోతు సైదులు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దేశబోయిన నాగరాజు, మద్ది నరేందర్ తోట సరస్వతి లు, ప్రధాన కార్యదర్శులుగా కొత్తజో నవీన్ కుమార్, కార్యదర్శిలు గా పొట్లచెరువు సువాసిని, పోగుల శ్రీనివాసు, యాదగిరి, కోశాధికారిగా మరాటి కుమారస్వామి ని ఎన్నుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సంకినేని పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడుగా ఎన్నికైన ననుబోతు సైదులు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మరోసారి బిజెపి మండల అధ్యక్షుడుగా అవకాశం ఇచ్చిన పెద్దలకు, బిజెపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురాకుల



వెంకటేశ్వర్లు, మేకల ఇమ్మానియేల్, సోమిరెడ్డి నర్సిరెడ్డి, తోట మురళి, పూల పెల్లి కృష్ణారెడ్డి, కురాకుల యాదగిరి, నిమ్మల యాదగిరి, నిమ్మల ఈశ్వర్ గౌడ్, పొన్నాల రాములు, కేశ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి బంగారం మాయం చేసిన పుత్రుడు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రేయసితో జల్సా కోసం దొంగతనానికి పాల్పడిన గుర్రపు జయంత్ 24 గంటల్లో దొంగతనం కేసును ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు.ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేరేమో కానీ పోలీసులు పట్టుకుంటారని తెలిపిన వరంగల్ ఎసిపి నందిరాం నాయక్.ఇంటి దొంగ నుంచి 11.16 తులాల బంగారం స్వాధీనం నిందితుడి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన ఏసీపీ నందిరామ్ నాయక్.వరంగల్ జిల్లా కేంద్రంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌పరిధిలోని పడమర కోటకి చెందిన గుర్రపు రామకృష్ణ ఇంట్లో ఆదివారం జరిగిన దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం ఫిర్యాదు దారుడు రామకృష్ణ ఫ్యామిలీ హైదరాబాద్ కి ఫంక్షన్ కోసం వెళ్లి మరలా అదే రోజు రాత్రి 08.30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో బీరువా తాళాలు తెరిచి కనిపించాయి. దీంతో వారు ఆ బీరువాను వెతకగా అందులో ఉండవలసిన మొత్తం 16 తులాల బంగారు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా బేగం ఆదేశాల మేరకు, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేశ్, సిబ్బంది వెంటనే దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని మంగళవారం ఉదయం పోర్ట్ రోడ్ జంక్షన్ వద్ద పట్టుకున్నారు.పోలీసులు పోర్ట్ రోడ్ జంక్షన్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నిందితుడు పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద నుంచి 11.16 తులాల బంగారం రికవరీ చేశారని, నిందితుడు ఫిర్యాదుదారుడు గుర్రపు రామకృష్ణ కుమారుడేనని తెలిపారు. నిందితుడు తన గర్ల్ ఫ్రెండ్ తో జల్సాలు చేయడానికి డబ్బులు అవసరమైందని, అలాగే కొన్ని అప్పులు తీర్చేందుకు ఇంట్లో ఉన్న బంగారం ఎవరికి తెలియకుండా దొంగతనం చేశానని పోలీసులు ముందు ఒప్పకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే బంగారం కరిగించి అమ్ముదామని వెళ్తుండగా పోలీసులు అతన్ని పట్టుకున్నారని తెలిపారు. దొంగతనం కేసుని ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన మిల్స్ కాలనీ సీఐ బొల్లమ్ రమేశ్ ను, సిబ్బందిని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అభినందించారు.



# టిపీసీసీ ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ రాజకీయాల్లో తనదైన శైలి ప్రదర్శిస్తూ కౌన్సిలర్ నుంచి జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించి అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర మంత్రిగా పనిచేసే ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సీనియర్ రాజకీయవేత్త బసవరాజ్ సారయ్యను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల వరంగల్ లో పార్టీ అభిమానులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. సారయ్యకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం శుభపరిణామం అని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వర్గాలు గ్రూపులు లేకుండా సామాన్య కార్యకర్తలను సైతం నేరుగా కలిసి మాట్లాడే గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకునిగా సారయ్యను గుర్తించి ఈ పదవిని ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు సారయ్య ను కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మాట్లాడుతూ అధిష్టానం తన సేవలు గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందని పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

**ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు– చేయిస్తున్నారు. సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 11 జూన్ 2025 పేజీలు : 8

## కొమ్మినేని అరెస్ట్ తగదు




వార్త 8లో

# ప్రతిష్టాత్మకంగా... పౌష్టికాహార పంపిణీ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.



వార్త 2లో



## అమ్మ మాట అంగన్వాడి బాట

వార్త 8లో



## మృతుల కుటుంబాలకు పిఆర్ పరామర్శ

వార్త 8లో

## జగదీశ్వర్ గౌడ్ కి అభినందనల వెల్లువ..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ గా నియమితులైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్ గౌడ్ కి శాలువా తో సత్కరించి ఫ్రై ఫ్రూట్ బాక్స్ బహుమతి ఇచ్చి అభినందనలు తెలిపిన మియాపూర్ గ్రామ వాస్తవ్యులు రాచమల్ల కృష్ణ గౌడ్.ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్,మానేపల్లి సాంబశివరావు, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

పాఠశాల విద్యను పటిష్టపరచడంలో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.



వార్త 2లో



## ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు..

వార్త 8లో

# ప్రతిష్ఠాత్మకంగా... పౌష్టికాహార పంపిణీ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా



పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు.జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత,స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పాఠశాల విద్యను పటిష్టపరచడంలో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు,ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలని, అలాగే ప్రతి కేజీబీవీ,వారీగా విద్యార్థుల నమోదు వివరాలను సమర్పించాలన్నారు. మంగళవా రం ఆమె ఉదయాదిత్య భవన్లో విద్యాశాఖ అధికారులతో పాటు ,మండలాల ప్రత్యేక అధికారులతో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షించారు.

### పాఠశాలల పునఃప్రారంభం

విద్యార్థుల నమోదు, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాలు, మధ్యహన్న భోజనం, విద్యార్థుల యూనిఫామ్,భవిత కేంద్రాల



సంసిద్ధత,మధ్యలో బడి మానేసేవారు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. 12 న పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా 12 ,13 న టీచర్లు,తల్లిదండ్రుల మెగా సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా చర్యలు చేపట్టాలని, పాఠశాల సెలవుల తర్వాత చాలా మంది బడి మానేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ తిరిగి బడిలో చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రతి పాఠశాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించాలని చెప్పారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డీఈఓ బిక్షపతి, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి,ఎం ఈ వోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

హనుమకొండ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఏనుగులగడ్డ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఎండలో నిలబడి వేచిచూస్తున్న ప్రయాణికుల దీర్ఘకాలిక కలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సాకారం చేశారు. ఏనుగులగడ్డలో ఆర్టీసీ బస్సు షెల్టర్ లేక పోవడంతో అక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రయాణికులకు నిలువ నీడ కరువైందని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయల్సి వస్తుందని స్థానికంగా ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాన్ని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై మంత్రి సురేఖ స్పందించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరే పరకాల, ములుగు, నర్సంపేట, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాల వైపుగా ప్రయాణం కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఏనుగులగడ్డ బస్టాప్ నుంచి నిత్యం పదుల సంఖ్యలో వెళ్తుంటాయని, గతంలో ఈ ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు షెల్టర్ ఉండేదని కానీ కాలక్రమేణ బస్సు షెల్టర్ కనుమరుగు కావడంతో ఇక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు నిలువ నీడలేకపోవడంతో పాటు కనీసం కూర్చునే వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని... పెద్ద సంఖ్యలో ప్రజలు దుకాణాల ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ



రోడ్డు పైనే బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారని సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ విషయాలను సుదర్ఘీంగా వివరిస్తూ ప్రత్యేకంగా లేఖ రాశారు. మంత్రి అభ్యర్ధన లేఖకు ఆయన వెంటనే స్పందించి, ఏనుగులగడ్డ లోతక్షణమే బస్టాండ్ నిర్మించేందుకు కావాల్సిన నిధులు 50 లక్షలు కేటాయించి తగిన ఏర్పాట్లు చూడాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు.

# ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీలో ఏ పదవులు దక్కకుండా చేస్తున్నారు

## -ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అమలు చేస్తున్న సీఎం రేవంత్

## -ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు మైనార్టీలపై వివక్ష చూపిస్తున్నారు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో ఇటు ఖమ్మం జిల్లాలో ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీలో ఏ పదవులు దక్కకుండా ఆర్ఎస్ఎస్ వాదులు వివక్షత చూపిస్తున్నారని బీఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఆరోపించారు.నిన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మైనార్టీ వ్యతిరేక విధానాలపై మీడియా సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ 23 డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ నాయకుడు షేక్ మహ్మద్ రసూల్ మాట్లాడుతూ మైనార్టీల మీద కక్షగట్టి మైనార్టీలను అణగదొక్కి మైనార్టీల ఆత్మ అభిమానాన్ని బలి తీసుకునేటట్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు.ఈ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లు ముఖ్య పదవులన్నీ వారి సామాజిక వర్గాలకే పంచుకున్నారు తప్ప మైనార్టీలకు ఒక్క పదవి కూడా ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు.షాధీ ఖాన శంకుస్థాపన చేసిన దాన్ని బఫర్ జోన్ పేరు చెప్పి నిలిపి వేశారు. కొత్త షాదీ ఖానా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మోసం చేశారని ఆరోపించారు. ఖమ్మంలో మైనార్టీ భవన్ కి కనీసం స్థలం కూడా కేటాయించలేదని అన్నారు. మైనార్టీలకు అన్ని విధాల అనగదొక్క ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రంజాన్ కి ఇచ్చే కేసిఆర్ కిట్ ఎటు పోయిందో అర్థం రంజాన్ కి ఇచ్చినంటి ఇఫ్తార్ విందులు ఏమైనాయని అర్థం కావట్లేదు రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అమలుపరుస్తున్నాడు. ఈ కాంగ్రెస్ పార్టీలో ఉండి అని నేను బిజెపి స్కూల్ కాలేజీ తెలుగుదేశం అని చెప్పి అంటే ఆయన స్కూల్ లైఫ్ లోనే మైనార్టీల పట్ల ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మనకే నాయకులు సద్దాముా తదితరులు పాల్గొన్నారు.




# భూభారతిలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



**చేర్యాల/మద్దూరు, అక్షిత ప్రతినిధి:**

భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధికారులను కోరారు. ఈమేరకు మంగళవారం మద్దూరు మండలంలోని రెబర్తి గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ గఫూర్ రహీం కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాముల వద్ద నుండి కొనుగోలు చేసిన భూములను క్రేయం పొంది కబ్జాలో ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు చేయాలని, గతంలో నిరుపేద రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ప్రభుత్వ భూములకు కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, పాత పాస్ పుస్తకాలు ఉండి కబ్జాల ఉన్న రైతుల భూములను కబ్జా పంచనామ చేసి పట్టాలు ఇవ్వాలని అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, అందె పర్శరాములు, వంగపల్లి వెంకటయ్య, అందె కుమార్, వజ్జల మల్లయ్య, లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజ్ ను సన్మానించిన శేరిలింగంపల్లి నాయకులు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోనీ చిట్కూల్ గ్రామం లో నిర్వహించిన 5 జిల్లాల ఎన్ఎమ్ఆర్ యువసేన, సోషల్ మీడియా ప్రతినిధుల పరిచయ వేదిక సమావేశానికి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ముదిరాజ్ లు, ఎన్ ఎం అర్ యువసేన సభ్యులు చిట్కూల్ కు తరలి వెళ్లి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరా%శీ% నీలం మధు ముదిరాజ్ ను కలిసి ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, దానికి తనవంతు కృషి, సహకారం ఉంటుందినీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ ల పట్ల సానుకూలంగా ఉందని, ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ లకు న్యాయం జరిగేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంకరోళ్ల సురేష్ ముదిరాజ్, టి. కృష్ణ ముదిరాజ్, జనార్దన్, ముత్యాలు, భాస్కర్, స్వామి, పరమేశ్వర్, గణేష్, ఎం. సురేష్, బి. నరేందర్, రేణుక, బెనర్జీ, శేఖర్ మంగపత్తి, వాకిటి రాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పక్షాన నిలబడితే అక్రమ కేసులు బనాయిస్తున్న నాంపల్లి ఎస్ఐ శోభన్ బాబు

- రైతులకు అన్యాయం జరిగితే ఎంత దూరమైనా వెళ్లి పోరాడుతా

- మాజీ జెడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి



నాంపల్లి, అక్షిత న్యూస్:

అన్యాయం జరుగుతున్న రైతుల పక్షాన ప్రశ్నించేందుకు పోలీస్ స్టేషన్ కి వెళ్తే నాంపల్లి ఎస్సై శోభన్ బాబు అక్రమ కేసులు బనయిస్తున్నారని మాజీ జెడ్పీటిసి తెలుగోటి వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శోభన్ బాబు అన్ని భూముల సెటిల్మెంట్లే చేస్తూ అమాయకులైన రైతులను అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలతో రైతుల కోరిక మేరకు ఎస్ఐకి వివరించేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లగా తనపై దురుసుగా ప్రవర్తిస్తూ అక్రమంగా కేసు బనాయించాలని ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ ఉన్నారు. ఇలా ఎన్ని కేసులు బనాయించిన అన్యాయం జరుగుతున్న రైతుల వైపు నిలబడతానని కేసులే కాదు జైలుకు పంపిన కూడా ప్రశ్నించడం ఆపనని తనపై దురుసుగా ప్రవర్తించిన ఎస్సై శోభన్ బాబుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని అధికారులు విచారించి స్థానిక ఎస్సై పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజీమార్గంతోనే సమస్యలు పరిష్కారం





- ఈ నెల 14న జరిగే లోకాదాలతో వినియోగించుకోవాలి

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రాజీమార్గమే రాజ మార్గం అని, ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన సమన్వయం మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల మరియు ఫిర్యాదుదారు యొక్క సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజ మార్గమని ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు లోక్ ఆదలతును వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కాక్రమంలో రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య, మోత్కూర్ ఎస్ఐ నాగరాజు, అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు, కోర్టు కానిస్టేబుళు ,, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# జగదీశ్వర్ గౌడ్ కి అభినందనలు తెలిపిన యల మంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

మియాపూర్ డివిజన్ నుండి యలమంచి ఉదయ్ కిరణ్ మరియు వారి బృందం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన జగదీశ్వర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలసి,శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో నిబద్ధత గల నాయకులు జగదీశ్వర్ గౌడ్ అని ఆయన నాయకత్వ భాద్యతల్లో అదే స్ఫూర్తి తో విజయవంతంగా కొనసాగాలని, తెలంగాణ ప్రజలకు మరింత అంకితభావంతో సేవలందించాలని కోరుకుంటున్నాము అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు .

# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

దేవరకొండ, అక్షిత ప్రతినిధి :

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దేవరకొండ మండలం ముదిగొండ గ్రామంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ దేవరకొండ మండల ఇంచార్జ్ బొజ్జ చిన్న మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేసి ఎమ్మార్పీఎస్ దిమ్మలను నిర్మించి అంగరంగ వైభవంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ దిమ్మలను ఏర్పాటు చేసి జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గం, ఇన్చార్జ్ , మారుపాక గోపాల్, మాదిగ. దేవరకొండ నియోజకవర్గ ఎంఎస్ఎఫ్ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్, కొత్తమ్ శేఖర్ మాదిగ. ముదిగొండ సిద్దు మాదిగ. కొత్తం సాయి మాదిగ కొత్తం వీరేశం మాదిగ కొత్తం శ్రీకాంత్ మాదిగ, గుర్జిగాల రవి బిక్షపతి బాలు. తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ల తంటాలు,టార్గెట్ పూర్తి చేస్తేనే కొలువు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వెట్టిచాకిరి గతంలో నిరక్షరాశులకు శ్రామిక రంగంలో మాత్రమే ఉండేది కానీ ప్రస్తుతం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులపై ఆడ్మిషన్ల కత్తి వేలాడుతున్నది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలను చేర్పిస్తేనే కొలువు లేకుంటే కష్టమేనని యాజమా న్యాలు చెబుతుండడంతో.. టీచర్లు పిల్లలకోసం అన్ని గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. పాఠశాలల యాజమాన్య లు టీచర్లను ఉదయాన్నే బస్సులో గ్రామాల్లో వదిలేసి వెళ్లగా.. వారు అడ్మిషన్లకోసం ఇంటింటికీ తిరుగుతూ పాట్లు పడుతున్నారు. జిల్లా నుంచి ప్రైవేట్ పాఠశాలల బస్సులు, మండలంలో ని పలు గ్రామాల్లో తిరుగుతున్నాయి.ఇప్ప టికే పలువురు విద్యార్థులు గురుకులాల బాట పడుతుండగా కేవలం ఆర్థికంగా స్థిరపడ్డ వారు మాత్రమే ప్రైవేట్ వైపు మొగ్గ చూపుతున్నారు.





## ప్రతి టీచర్ కొత్త అడ్మిషన్లు తీసుకు వస్తేనే కొలువు

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఒక్కొక్క టీచర్ కి టార్గెట్ గా అడ్మిషన్లు చేయాల్సిందేనని నిబంధనలు విధిస్తున్నాయి. దీంతో టీచర్లు మార్కెటింగ్ ఏజెంట్ల అవతారం ఎత్తుతున్నారు. మరోవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట పేరిట గ్రామాల్లో తిరుగుతున్నారు. దీంతో అడ్మిషన్లు దొరక్క ఇబ్బందులు పడుతు న్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇచ్చే అరకొర జీతాలకు వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని తీరా అడ్మిషన్లు తీసుకొచ్చాగా తల్లిదండ్రులను ఆఫీసు ఈ ఫీజు స్పెషల్ ఫీజు టర్మ్ ఫీజు యూనిఫామ్ పుస్తకాలు బెల్టు బ్యాచ్ వంటివి చెబుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడంతో తల్లిదండ్రులు తిరిగి తక్కువ ఫీజు తీసుకునే పాఠశాలలో వైపు మొగ్గ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు సైతం ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వడం నాణ్యమైన విద్య బోధన పుస్తకాలు మధ్యాహ్న భోజనం గల టీచర్లచే విద్యాబోధన 1 నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం తరగతులలో బోధన ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఐఐటీలో ప్రాధాన్యత ఇస్తూ ఉండడంతో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం ప్రభుత్వ రంగంలో పెరగడంతో ప్రభుత్వ పాఠశాల వైపే గ్రామీణ పట్టణ ప్రజలు ముగుచూపుతున్నట్లు తెలుస్తోంది.

# జగదీశ్వర్ గౌడ్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా నియామకం అయిన శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ కు ఆయన నివాసం లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ జన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోర్నాల రవికుమార్ గౌడ్, రాచ మల్ల కృష్ణగౌడ్, మన్నెంపల్లి సాంబశివరావు, తాంద్ర రాంచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల రాంబాబు, నవీన్ నేత, కొండా అశోక్ గౌడ్, కడుకుంట్ల రాఘవేంద్ర, సత్యరాజ్, శివ, శ్రీకాంత్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ పాస్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి

## ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజుకుమార్‌గౌడ్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలను 20% పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.ఇప్పటికే గతంలో పెంచిన బస్ ఛార్జీలు, స్టూడెంట్స్ పాస్ ఛార్జీలు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ 20% ఛార్జీలు పెంచి అమలు చేస్తే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రధానంగా ఉన్నత విద్య కోసం బస్ ను నమ్ముకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోని చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థులు కోసం బస్సులు నడపడం లేదు. ఒక ప్రక్క బస్సులు సంఖ్య పెంచి, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో ఛార్జీలు, బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య. తక్షణమే పాసుల ఛార్జీలు పెంపు ఆలోచనలు విరమించుకోవాలి. లేకుంటే అన్ని డిపోల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలకు నిర్వహిస్తుంది.



# అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయాలి విద్యా శాఖాధికారి కి విద్యార్థి సంఘాల వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అనుమతి లేకుండా వరంగల్ మండలం పరిది ఎల్.బి నగర్ లో నడుపుతున్న షాహిన్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా విద్యా శాఖాధికారి జ్ఞానేశ్వర్ కి ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఏ.ఐ.ఎస్.బి. ఎస్.ఎఫ్.ఐ. నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ .శరత్, ఏం. డి రోహిత్ , సీ. ప్రశాంత్ లు మాట్లాడుతూ అనుమతి లేకుండా నగరం లో నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాల పై దృజాగ అడ్మిషన్లు తీసుకుంటూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే డి.ఈ.ఓ చొరవ తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు దృశ్య స్కూల్ ను సీజ్ చేయాలని అదేవిధంగా విద్యార్థులను , విద్యాశాఖ అధికారులను మోసం చేసిన స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డీ,ఈ,ఓ బదులిస్తూ నిబంధనల ప్రకారం చర్యలుంటాయన్నారు.కార్యక్రమం లో బాధ్యులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## తిరుమలగిరి ఎమ్మార్వో హరిప్రసాద్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం లో మున్సిపల్ కేంద్రంతో పాటు మావిడాల గ్రామంలో మంగళవారం నాడు రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు తమ సమస్యలను రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు తిరుమలగిరి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూసమస్యలపై రైతులనుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దరఖాస్తులు స్వీకరించుటకై తహసీల్దార్ బీ.హరిప్రసాద్ టీమ్ రెండవ రోజు రెవెన్యూ సదస్సు నిర్వహించటం జరిగినది. మామిడాల గ్రామంలో డి టి జాన్ మహమ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించటం జరిగింది. భూసమస్యల పరిష్కరించటం కోసం రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నమూనా లో తగిన ఆధారాల యుక్తంగా దరఖాస్తులు సమర్పించి రెవెన్యూ సిబ్బందికి సహరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహ రావు, ఇంచార్జ్ ఎంపీ డి ఓ భీమ్ సింగ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో భారీగా నకిలీ పత్తి విత్తనాల సీజ్ చేసిన సూర్యాపేట జిల్లా పోలీస్

## కె. నరసింహ , ఎస్పి

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశం నందు కేసుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు చేరకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుని నిఘా ఉంచి నకిలీ విత్తనాలు అమ్ముతున్న నిందితులను ఈరోజు ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగినది అని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. మోతే పోలీస్ స్టేషన్ కేసులో ఇద్దరు నిందితులని, ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి సుమారు 65 లక్షల విలువగల 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగినది. రైతులు ఎక్కడ కూడా మోసపోవద్దు అనే ఉద్దేశ్యంతో కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం జరిగినది అని తెలిపినారు. జిల్లా పోలీసు, వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం, ఈ నకిలీ విత్తనాల గురించి క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి అవి రైతులకు సరఫరా జరగకుండా పని చేస్తున్నాము అని అన్నారు.కేసు వివరాల గురించి ఎస్పి మాట్లాడుతూ ఆత్మకూరు పీఎస్ కేసు లో రోజున సోమవారం రోజు ఉదయం 9 గంటల సమయంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్ పోలీసు మరియు ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం గా ఉన్న వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కు చెందిన ఏ 2 తండా నగేష్ అనే నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఇతను 120 ప్యాకెట్లు కలిగిన నకిలీ విత్తనాల గోనెసంచిని బండి పై పెట్టుకొని వెళుతుండగా అదుపులోకి తీసుకున్నాము. ఇతని విచారించగా ఇతడు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన ఏ 3 నిందితుడు పంది రాముల వద్ద విత్తనాలు తెస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ విత్తనాలు రైతులను మోసం చేసి గడ్డి మందు తట్టుకునేదని, అధిక దిగుబడిని ఇచ్చేవి అని రైతులను మోసం చేస్తున్నట్లు గుర్తించి ఏ 2 తండా నగేష్ ఒప్పుకోలు ప్రకారం ఏ 3 నిందితుడు పంది రాములను అతని గ్రామంలో అదుపులోకి తీసుకోవడం జరిగినది ఇతని వద్ద 120 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నాము. ఏ 3 నిందితునికి ఈ నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న ఏ 4 బానోతు జయరాం అతని స్వగ్రామం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మైలవరం లో విత్తనాల దుకాణం షాప్ ఉన్నది, ఏ 4 దుకాణం వద్దకు గుంటూరు టౌన్ బాలాజీనగర్ కు చెంది ఏ 5 నిందితుడు తరిగొప్పల శ్రీనివాసరావు రగా ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. జయరాం షాపులో నిల్వచేసిన 37 బస్తాల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ బస్తాలో ఒక్కొక్క దానిలో 120 ప్యాకెట్లు నకిలీ విత్తనాలు కలవు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న విత్తనాలు సుమారు 63 లక్షలు రూపాయలు. ఈ విత్తనాలు జిల్లా మొత్తంలో అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు వీరిని అదుపులోకి తీసుకుని విత్తనాలు రైతులకు చేరకుండా చేశాము. ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్ కేసులో బాపట్ల జిల్లా ఇంకోలు గ్రామానికి చెందినఏ1మాగులూరిసాంబశివరావు, కర్నూలు జిల్లా పల్లిపాడుకు చెందిన %ూ%ఏ 6 చెవుల నరసింహులు పరారీలో ఉన్నారు. ఏ 1 సాంబశివరావు ఎండీ గా వ్యవహరిస్తు అరుణోదయ అనే విత్తన కంపెనీ నిర్వహిస్తున్నాడు, ఈ కంపెనీ నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ప్యాకెట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించడం జరిగినది. వీరి ఇరువురిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని రిమాండ్ కుతరలిస్తాము.మోతే పీఎస్ కేసులో నమ్మదగిన సమాచారంపై సిసిఎస్ పోలీసులు మరియు మోతే పోలీసులు సంయుక్తంగా రావిపాడు గ్రామంలో ఏ 1 వెలుగు శ్రీను ఇంట్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా అక్కడ అడ్వాన్స్ 333, అరుణోదయ అనే కంపెనీ పేర్లుగల 98 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు గుర్తించి వాటిని సీజ్ చేయడం జరిగినది పోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితున్నే విచారించగా ఏ 1 కు భందువైన ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏ 2 చర్లపల్లి శాతవాహన అనే నిందితుని తో కలిసి మోతే మండల పరిసర గ్రామాలలో, జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ఈ విత్తనాలు గడ్డి మందును తట్టుకునేవి అని అధిక దిగుబడిన ఇచ్చే మంచి రకం పత్తి విత్తనాలు అని నమ్మించి రైతులకు ఈనకిలీవిత్తనాలు అమ్ముతున్నామని ఒప్పుకున్నాడు. ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ 2 నిందితున్ని అతని స్వగ్రామం నందు అరెస్టు చేసి 30 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగినది. వీరికి ఈ విత్తనాలు సరఫరా చేస్తున్న ఏ 3నిందితుడు తిరుమల్ కర్ణాటక రాష్ట్రం నలుగునూర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగినది ఇతనిని పట్టుకోవడానికి పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈకేసులో రూ.2.లక్షల విలువ 58 కే జి ల నకిలీ విత్తాలు సీజ్ చేశాము అన్నారు.రైతులకు విన్నపము. నకిలీ విత్తనాలను గుర్తించాలి, అప్రమత్తంగా ఉండాలి, విడి విత్తనాలతో అధిక ప్రమాదం అనేది గమనించాలి. ఎవరైనా మధ్యవర్తులు గ్రామాలలోకి వచ్చి విత్తనాలు అమ్ముతున్నామంటే నమ్మి వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయవద్దు. నమ్మకమైన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం మేలు. నమ్మకమైన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి, అవసరమైతే స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి. పిడి యాక్ట్ నమోదు చేస్తాం.ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తున్న రైతులను మోసం చేసిన వ్యవసాయానికి నష్టం వాటిల్లేలా నకిలీ విత్తనాలు అమ్మిన అలాంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మీడియాతి సైతం నమోదు చేయడం జరుగుతుంది. డీలర్లు బాధ్యతగా ఉండాలి రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి వ్యవసాయానికి రైతుకు సహాయం అందించాలని కోరారు. పోలీస్ శాఖ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఎవరైనా గ్రామాలలో వచ్చిన నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు అలాంటి వారి సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని ఎస్పీ సూచించారునకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులలో బాగా పని చేసిన సీసీఎస్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శివకుమార్ , ఎస్ ఐ హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ లు



విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హెూమ్ గార్డ్ మంజుల ఉన్నారు, , సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, మునగాల సి ఐ రామకృష్ణ రెడ్డి, ఆత్మకూర్ యస్ ఎస్ ఐ శ్రీకాంత్, మోతే ఎస్ ఐ యాదవెందర్ మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డి సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రివర్గంలో చోటు కల్పించాలి:

**ఎన్ఎస్యూఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన బాలునాయక్**

**జెడ్పి చైర్మన్,ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ నేత బాలునాయక్**

**తెలంగాణలో అతి పెద్ద సామాజిక వర్గమైన ఎస్టీ సామాజిక వర్గం ,, ఎమ్మెల్యే బాలు నాయక్ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలి.**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు యేకుల రాజారావు,యేకుల సురేష్,మేడ సైదులు, భూతం సైదులు మాలమహానాడు నాయకులు.**

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, సుదీర్ఘకాలం పార్టీకి సేవలందిస్తూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ యేకుల రాజారావు సహా పలువురు నాయకులు డిమాండ్ చేశారు. బాలు నాయక్‌ను మంత్రివర్గంలో చేర్చడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.పార్టీలో ఎన్ఎస్యూఐ, యువజన కాంగ్రెస్, టీపీసీసీలో పలు కీలక బాధ్యతలు నిర్వహించిన బాలు నాయక్, జిల్లా జెడ్పి చైర్మన్ మరియు ఎమ్మెల్యేగా పలుమార్లు ఎన్నికయ్యారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ప్రజా సేవకు మరింత వెసులుబాటు కలుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, దేవరకొండ వంటి వెనుకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, మారుమూల ప్రాంతమైన దేవరకొండలో అభివృద్ధి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలబడేందుకు నిరంతరం కృషి చేస్తున్న బాలు నాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు. తెలంగాణలో పెద్ద సామాజిక వర్గమైన ఎస్టీ లంబాడాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా నాయకులు యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు భూతం సైదులు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోగిని చంద్రమౌళి, నియోజకవర్గ నాయకులు రెడ్డి మల్ల రవి, కోడి రెక్క చెన్నయ్య, చలి చీమల పర్వతాలు, దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు అనిమల్ల సురేష్,



డిండి మండల అధ్యక్షులు నారీమల్ల మల్లేష్,పి.ఏ పల్లి మండల ప్రధాన కార్యదర్శి మండలి జోజి రాకేష్, ముల్లగిరి రాకేష్, బయ్య శ్రీనివాస్,గోరేటి అంజయ్య, మురళి పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు రకాల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు





**మిర్యాలగూడ జూన్ 10 అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో మూడు రకాల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎడవెల్లి శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సేర్ఫ్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కిషోర బాలికలు, 60ఏళ్లు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కొత్తగా 36 పరస్పర సహకార సంఘాల ఏర్పాటు చేశామని వారికి జిల్లాలో 3 టీంలు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ ఏడాది బ్యాంకు లింకేజ్ రుణాలు సుమారు రూ.1090కోట్లు, డీఆర్డీఓ నుండి రూ.144కోట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. గత ఏడాది రూ.1200 కోట్లు బ్యాంకు లింకేజ్ రుణాలు ఇచ్చామని వాటిలో68 శాతం వసూలు చేశామని, 32 శాతం వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత ఋణాలు చెల్లిస్తే కొత్త రుణాలు పొందే అవకాశం ఉంటుందని అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. పరస్పర సహకార సంఘాల నూతన సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి ఆర్థిక సాధికారత సాధించాలని కోరారు. సంఘాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎపిఎంలు కృష్ణమూర్తి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ఉపాధ్యక్షులుగా పంగ గురుస్వామి



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మేళ్లచేర్వు మండలం ఉపాధ్యక్షులుగా రేవూరు గ్రామానికి చెందిన పంగ గురుస్వామి ని నియమిస్తూ సోమవారం మండల అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యొక్క భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తానని రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానని,తన నియమకానికి సహకరించిన రాష్ట్ర నాయకులుకు ,జిల్లా నాయకులుకు ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో భూసారం పెరుగుతుంది

## తిరుమలగిరి మండలంలోని రైతు వేదికలో వరి పరిశోధన సమస్త శాస్త్రవేత్తలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రం రైతు వేదిక లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని,రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చౌహాన్ %ಡ% కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు,శాస్త్రవేత్తలు , వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై, వరిలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణ కావాలి అని రైతులు కోరారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కే.వి.కే నందు లభించే వివిధ కూరగాయల, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చుని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఉద్యమ శాఖ అధికారి ప్రమిత వ్యవసాయ విస్తరణ అధికారులు కే. వెంకట్ రెడ్డి, పి.అవినాష్, రైతులు రాజయ్య, కొండల్ రెడ్డి, వెంకయ్య లక్ష్మీ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడం వలన ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినారు. మంగళవారం సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ టి సి బస్సులలో మహిళలకి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకి ఆర్థికంగా నష్టం జరుగుతుంది కాబట్టి మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం కాకుండా 15000 రూపాయల ఆర్థిక సహాయం



అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డు లేదా ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు నూతన కంటి ఆనందం ఎర్ర బొజ్జు రమేష్ సతీష్ పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట




**మిర్యాలగూడ, జూన్ 10 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రాజెక్టు పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అంగన్వాడీ కేంద్రాలలో అందించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు అనంతరం సెక్టర్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పిల్లల యొక్క మేథో వికాసం 0-5 సంవత్సరాల వయసులోనే 95 శాతం డెవలప్మెంట్ జరుగుతుందని ఆ సమయంలో పిల్లల మెదడుకు క్షమత కలగకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటుకు ధీటుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సప్లై చేయడం జరిగిందని మెటీరియల్ తో అంగన్వాడీ టీచర్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా పిల్లల మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఆకుకూరలతో లేదా కూరగాయలతో కూడిన పప్పు వండి భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం స్నాక్స్ మురుకులు అందించడం జరుగుతుందని దీంతో పిల్లల ఆరోగ్య పోషణ స్థితి ఎంతో మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆలనా పాలన అమ్మను మరిపించేలా అంగన్వాడీ టీచర్, హెల్పర్ చూసుకుంటారన్నారు. పిల్లల మేధో వికాసానికి, సాంఘిక అభివృద్ధికి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలు చేపిస్తూ ప్రతి నెల పిల్లల పోషణ స్థితిని అంచనా వేస్తూ వారి ఆరోగ్య స్థితి మెరుగు పడేలా పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు సేవలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ప్రతి పిల్లవాడిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని వివరించారు. తదుపరి అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లాలు నాయక్, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎఎల్ఎంఎస్సి సభ్యులు కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ బొంద పార్వతి,సిహెచ్.రామానుజమ్మ, అంగన్వాడీ హెల్పర్స్, గ్రామస్తులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు..

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు విచ్చేసి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి సమక్షంలో బారి కేక్ కట్ చేశారు.శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిసలిగంటివీరేందర్,పల్స మాల్సూర్ గౌడ్,కట్కూరి కార్తీక్ రెడ్డి, పగిళ్ల సుశీందర్ రెడ్డి,గట్ల ఉమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంకినేని వరుణ్, అరుణ్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ ప్రజా సేవకై విలసిల్లాలని ఆకాంక్షించారు. పట్టణంలో పలు సెంటర్లలో టపాసులు కాల్చి,కేక్ కటింగ్ లుచేసికార్యకర్తలు కార్యక్రమంలో చల్లమళ్ళనరసింహ,కందుల రమేష్, బాలు నాయక్, పాల్గొన్నారు.

# కొమ్మినేని అరెస్ట్ తగదు

## కక్షపూరిత చర్యలను విడనాడాలి




**మిర్యాలగూడ, జూన్ 10 అక్షిత ప్రతినిధి :**

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టు, ఆంధ్రప్రదేశ్లో సాక్షి కార్యాలయాలపై దాడికి నిరసనగా మంగళవారం మిర్యాల గూడలో సబ్ కలెక్టరేట్ ముందు మంగళవారం మిర్యాలగూడ జర్న లిస్టుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. అనంతరం మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కక్షపూరిత విధానాలను అవలంబిస్తూ సాక్షి జర్నలి స్టులపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు పత్రిక మీడియా స్వేచ్ఛను హరిస్తూ జర్నలిస్టుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే కొమ్మినేనిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. సాక్షి కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ను కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, మహ్మద్ అస్లాం, అయ్యుబ్, జంగా లక్ష్మణ్ యాదవ్, సునీల్, రామకృష్ణ, హరీష్, వస్కుల రవి, నల్గ తుల నాగభూషణం, శివకృష్ణ, ఖాజా నాజీముద్దీన్, కాతోజు నాగాచారి, రా చకొండ రమేష్, కందుల రాం ప్రసాద్, బాలాజీ రావు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పిఆర్ పరామర్శ

## రూ. 10వేలు నగదు ఆర్థిక సహాయం

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని సుధాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందడం జరిగింది. అదేవిధంగా తోపుచర్ల గ్రామా నికి చెందిన బొప్పని మమత అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి-పిఆర్ పార్టీ నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ 5000 చొప్పున నగదు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిఆర్ మాట్లాడుతూ మృతురాలు బొప్పని మమత ఇద్దరు పిల్లలకన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మంగ యాదయ్య, కట్టా శ్రీనివాస్ రెడ్డి ,పాస్టర్ వేముల రాము, తాజా మాజీ వార్డు మెంబర్లు బొప్పని లక్ష్మయ్య,మంగ నాగరాజు, మంగ అంజి, నన్నబోయిన లింగయ్య యాదవ్, పాంపాటి ఆంజనేయులు, రాచూరి యాదయ్య, మంగ జానయ్య, బొప్పని కృష్ణయ్య, బొప్పని సైదులు, ఉగ్గం రామకృష్ణ యాదవ్, బొప్పని శ్రీనివాస్, రవీందర్, శాంతమ్మ,సైదులు, మంగ గోపి, వంటెద్దుమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీతయ్య మృతి బాధాకరం

## చైర్ పర్సన్ తిరపతమ్మ సుధీర్.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

నడిగూడెం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిపల్లి సీతయ్య మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సీతయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీలు వేరైనాప్పటికి సిద్ధాంతల కోసం పార్టీ అధికారంలో ఉన్నా,లేకున్నా గ్రామంలో పార్టీ బలోపేతం కోసం నిజమైన కార్యకర్తగా గత ప్రభుత్వాన్ని ఓడించేందుకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో టిడిపి కలిసి పని చేయడంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ప్రజల తరపున పోరాడుతూ టీడీపీ పార్టీకి ఎంతో సేవ చేశారని సీతయ్య సేవలు మరువలేనివి అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్న శ్రీనివాస్, పల్లపు శీను, గుండు శ్రీను, గుండు లింగరాజ్ , ఎలుగూరి నాగరాజ్ , విజయ్, వంశీ, శ్రీకాంత్, మధు, దినేష్,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

